ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 09-2-2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉదయం 2026 పరీక్షా పే చర్చా రెండో ఎపిసోడ్‌లో దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో సంభాషించనున్నారు.
2. మలేషియాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి స్వదేశానికి తిరిగి వచ్చారు.
3. దేశంలో నక్సలిజంను మార్చ్ 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు.
4. ICC టీ 20 ప్రపంచ కప్పు పోటీలో ఈ రోజు మూడు మ్యాచ్ లు జరుగుతాయి. ఫుట్బాల్ లో సర్వీసెస్ జట్టు కేరళను 1–0తో ఓడించి 79వ సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ గెలుచుకుంది.

## PM-PARIKSHA PE CHARCHA-2ND EPISODE:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉదయం 2026 పరీక్షా పే చర్చా రెండో ఎపిసోడ్‌లో దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో సంభాషించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు పలు వేదికలపై ప్రసారం కానుంది. బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ పరస్పర చర్చ పరీక్షల ఒత్తిడి నివారణ, సిద్ధత వ్యూహాలు, సమయ నిర్వహణ, అలాగే విద్యార్థులు ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేలా చేయడంపై దృష్టి సారించనుంది. సోషల్ మీడియా పోస్టులో ప్రధానమంత్రి ఈ ఎపిసోడ్‌లో తమిళనాడులోని కోయంబత్తూరు, ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్, గుజరాత్‌లోని దేవ్ మోగ్రా, అస్సాంలోని గువాహాటికి చెందిన

ఎగ్జామ్ వారియర్స్ వీరులు పాల్గొంటారని తెలిపారు. పరీక్షా పే చర్చా 9వ సంచికలోని రెండో ఎపిసోడ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్, దూరదర్శన్, అలాగే కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా వేదికలపై ప్రసారం చేయనున్నారు. ఈ కార్యక్రమం WAVES OTT, అమెజాన్ ప్రైమ్ వీడియో, జియో, ZEE5, సోనీ లివ్ స్పోటిఫైలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఈ సెషన్‌లో బోర్డు పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి, ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి, సానుకూలంగా ఎలా ఉండాలి, ఆందోళన ఒత్తిడి వంటి సాధారణ సవాళ్లను ఎలా అధిగమించాలనే విషయాలపై ప్రధానమంత్రి ప్రాయోగిక సూచనలు అందించనున్నారు. ఈ నెల 6వ తేదీన తొలి ఎపిసోడ్ ప్రసారమై, అందులో ప్రధానమంత్రి మోదీ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ పాల్గొన్నవారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ ప్రజాదరణ పొందిన వార్షిక కార్యక్రమం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒక జన్ ఆందోళన్‌గా మారింది. మైగోవ్ పోర్టల్ ద్వారా 4.5 కోట్లకు పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇందులో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారు. ప్రధానమంత్రి ఆలోచనతో రూపుదిద్దుకున్న పరీక్షా పే చర్చా కార్యక్రమం జాతీయ విద్యా విధానం–2020కు అనుగుణంగా రూపొందించారు.

NSD

**REV. NEW DAY PM-MALAYSIA VISIT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మలేషియాలోని కౌలాలంపూర్‌లో మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో విస్తృత స్థాయి చర్చలు జరిపారు. రక్షణ , భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం, ఆర్థిక ఇన్నోవేషన్ భాగస్వామ్యాన్ని మరింత పెంచడం ప్రధాన అంశాలుగా ఈ చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణ , ఆడియో–విజువల్ సహ నిర్మాణం , అవినీతి నిరోధం నియంత్రణ, సెమీకండక్టర్ అభివృద్ధి, ఆరోగ్యం వైద్యం, స్కాలర్‌షిప్‌ల ఏర్పాటు, అలాగే ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ మలేషియాకు చెందిన పేయ్‌నెట్ మధ్య ఒప్పందం వంటి అంశాలపై రెండు దేశాల మధ్య పలు ఒప్పందాల పై సంతకాలు జరిగాయి. భారత్–మలేషియా సహకారం సముద్ర భద్రత , రక్షణ ఉగ్రవాద వ్యతిరేక చర్యల రంగాల్లో

మరింత విస్తరిస్తుందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరి స్పష్టమైనదని, ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలు లేకుండా , ఎలాంటి రాజీ లేకుండా కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

Bite … MODI

ఇంధనం, మౌలిక సదుపాయాలు, తయారీ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ రంగాల్లో కూడా ద్వైపాక్షిక సహకారం బలపడుతోందని ఆయన పేర్కొన్నారు. సముద్ర పొరుగు దేశాలుగా భారత్ – మలేషియాలకు ప్రత్యేక బంధం ఉందని , ప్రజల మధ్య బలమైన సంబంధాలు మలేషియాలో ఉన్న ప్రవాస భారతీయ వలస సమాజం దీనికి ఆధారమని ఆయన చెప్పారు. ఆడియో – విజువల్ సహ నిర్మాణ ఒప్పందం సినిమాలు సంగీత రంగాల్లో , ముఖ్యంగా తమిళ సినీ పరిశ్రమలో పరస్పర సహకారానికి దోహదపడుతుందని తెలిపారు.

NSD

**NSA-CANADA VISIT:**

జాతీయ భద్రత చట్ట అమలు అంశాలపై సహకారానికి మార్గనిర్దేశం చేయడానికి భారత్, కెనడా ఒక సంయుక్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవడానికి అంగీకరించాయి. మొన్న ఒట్టావాలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆయన కెనడా జాతీయ భద్రతా సలహాదారు నాథలీ డ్రూయిన్ మధ్య సమావేశంలో తీసుకున్నారు. నిన్న ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్న విదేశాంగ మంత్రిత్వ శాఖ, తమ దేశంలో పౌరుల భద్రత, రక్షణకు మద్దతుగా చేపట్టిన కార్యక్రమాల్లో పురోగతిని రెండు పక్షాలు గుర్తించాయని తెలిపింది.

NSD

**CHHATTISHGARH-AMIT SHAH:**

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న నక్సల్ వ్యతిరేక చర్యలు అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు రెండు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. భద్రతా కేంద్రీకృత వ్యూహం, మౌలిక వసతుల బలోపేతం, నక్సలైట్ల ఆర్థిక నెట్‌వర్క్ లపై కఠిన చర్యలు లొంగుబాటు విధానం సానుకూల ఫలితాలను ఇచ్చాయని ఆయన చెప్పారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఒకప్పుడు నక్సల్ హింసకు కేంద్రమైన ఛత్తీస్‌గఢ్ , ఇప్పుడు బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రతీకగా మారిందని అన్నారు. క్రీడలు , ఫోరెన్సిక్ సాంకేతిక విద్యను ప్రోత్సహిస్తూ, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ రాష్ట్ర యువత ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి , ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ , పోలీసు పరిపాలన కేంద్ర భద్రతా సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. అనంతరం నవా రాయ్‌పూర్‌లో "ఛత్తీస్‌గఢ్ @25: షిఫ్టింగ్ ద లెన్స్" అనే జాతీయ సదస్సులో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

బైట్ ... అమిత్ షా

NSD

JADHAV-AYUSH AND CGHS:

ఆరోగ్య సేవలను మెరుగుపరచేందుకు కేంద్ర ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకుంటోందని కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ అన్నారు. ఛత్రపతి సంభాజీనగర్‌లో ఆయుష్ సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడుతూ మధుమేహం , రక్తపోటు, ఒత్తిడి వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులను ఎదుర్కొనేందుకు దీర్ఘకాలిక ఆరోగ్యం , రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు సీజీహెచ్‌ఎస్‌లో ఆయుష్ సేవలను చేర్చినట్లు చెప్పారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లు వారి కుటుంబాలకు లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు.

NSD

**FOOTBALL-SANTOSH TROPHY**:

నిన్న అస్సాంలోని ధకువాఖానా స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో కేరళను 1–0తో ఓడించి సర్వీసెస్ జట్టు 79వ జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ (సంతోష్ ట్రోఫీ)ను గెలుచుకుంది. ఈ విజయంతో సర్వీసెస్‌కు ఇది ఎనిమిదో సంతోష్ ట్రోఫీ టైటిల్‌గా నిలిచింది.

NSD

**CRICKET T20 WC**:

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా నిన్న రాత్రి కొలంబోలో జరిగిన గ్రూప్–బి మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంక ఐర్లాండ్‌పై 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముంబైలో జరిగిన గ్రూప్–సి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ నెపాల్‌ను నాలుగు పరుగుల తేడాతో ఓడించింది. మరో మ్యాచ్‌లో చెన్నైలో జరిగిన గ్రూప్–డి పోరులో న్యూజిలాండ్ ఐదు వికెట్ల తేడాతో అఫ్గానిస్తాన్‌పై విజయం సాధించింది. ఈ రోజు జరగనున్న మ్యాచ్‌లలో ఉదయం 11 గంటలకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గ్రూప్–సి మ్యాచ్‌లో స్కాట్లాండ్–ఇటలీ తలపడనున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు కొలంబోలో గ్రూప్–బి మ్యాచ్‌లో జింబాబ్వే–ఓమన్ తలపడతాయి. చివరిగా సాయంత్రం 7 గంటలకు అహ్మదాబాద్‌లో గ్రూప్–డి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా–కెనడా మధ్య పోరు జరుగుతుంది.

NSD

**THAI POLL RESULTS:**

నిన్న జరిగిన అకస్మాత్తు సార్వత్రిక ఎన్నికల్లో థాయ్‌లాండ్ అధికార పార్టీ భూమ్‌జైథాయ్ పార్టీ విజయం దిశగా దూసుకెళ్తోంది. దీంతో కొత్త కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయంలో ప్రధానమంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్‌కు పైచేయి లభించినట్లు తెలుస్తోంది. దాదాపు 90 శాతం పోలింగ్ కేంద్రాల ఫలితాలు వెలువడగా, పార్లమెంట్ దిగువ సభలోని 500 స్థానాల్లో 194 స్థానాల్లో అనుతిన్ నేతృత్వంలోని పార్టీ ఆధిక్యంలో ఉంది.

NSD

**PM-PARIKSHA PE CHARCHA-2ND EPISODE**

Prime Minister Narendra Modi will interact with students across the country in the second episode of the Pariksha Pe Charcha 2026 this morning. The programme is scheduled to be telecast at 10 am across multiple platforms. With board exams around the corner, the interaction will focus on addressing exam stress, preparation strategies, time management and helping students approach tests with confidence. The Prime Minister in a social media post said that this episode will feature exam warriors from Coimbatore in Tamil Nadu, Raipur in Chhattisgarh, Dev Mogra in Gujarat and Guwahati in Assam.

The second episode of the 9th Edition of Pariksha Pe Charcha will be telecast on Prime Minister Narendra Modi's YouTube channel, Doordarshan, and the Ministry of Education's social media platforms. The programme will also be live on WAVES OTT, Amazon Prime Video, Jio, ZEE5, Sony LIV, and Spotify.

In this session, the Prime Minister will share practical advice on handling board examinations, building confidence, staying positive, and overcoming common challenges such as anxiety and pressure.

The first episode aired on 6th of this month, during which Prime Minister Modi answered questions and interacted warmly with participants.

The popular annual programme has evolved into a nationwide Jan Andolan, witnessing participation of more than 4.5 crore students, teachers, and parents registering through the MyGov portal.

The Pariksha Pe Charcha initiative has been conceptualized by the Prime Minister and is in alignment with National Education Policy 2020. It aims at reshaping the examination experience of students by fostering confidence, positivity, and holistic well-being, and celebrating the exam season as a Utsav.

<><><>**X/NET/CB/0403**

**TRIPTI: MEENU EP-I 08.02.2026**

**EVE. PM MALAYSIA (WITH V/C)**

Prime Minister Narendra Modi today held wide-ranging talks with his Malaysian counterpart Anwar Ibrahim in Kuala Lumpur. The talks covered political, defence and security cooperation, trade and investment, the digital economy, energy, education, tourism and regional issues.

On the second and final day of Prime Minister Modi's visit to Malaysia,

the two sides committed to work on sixteen agreements and engagements across different sectors, including disaster management, audiovisual co-production, combating and preventing corruption, and semiconductors.

Prime Minister Modi said cooperation between the two countries will expand in intelligence sharing, maritime security, defence and counter-terrorism. Mr Modi underlined that India's position on terrorism is clear, with no double standards and no compromise.

The Prime Minister, who was on his third official visit to Malaysia and his first since ties were elevated to a Comprehensive Strategic Partnership, highlighted that cooperation between India and Malaysia is growing and both sides will deepen collaboration in artificial intelligence, semiconductors, health and food security. He noted that the CEO Forum has opened new opportunities for trade and investment.

Prime Minister Modi also said India remains committed to ASEAN centrality and congratulated Malaysia on its chairmanship of ASEAN. He said both countries agreed to complete the review of the ASEAN-India Trade in Goods Agreement at the earliest. He added that India and Malaysia are working together for development, peace and stability in the Indo-Pacific region.

The India-Malaysia Joint Statement released after the talks reaffirmed the commitment of both sides to further expand the Comprehensive Strategic Partnership. The two leaders agreed to enhance trade and expand cooperation in priority sectors including infrastructure, renewable energy, advanced manufacturing, semiconductors and digital technologies. They also welcomed the outcome of the 10th India-Malaysia CEOs' Forum.

The Joint Statement also noted the formalisation of the Malaysia-India Digital Council to advance cooperation in the semiconductor ecosystem, digital public infrastructure, cybersecurity, artificial intelligence and fintech. Both sides also supported efforts to establish cross-border payment linkages to facilitate business and tourism.

During the visit, the Prime Minister also interacted with leading business representatives, including executives from major Malaysian companies, to discuss investment plans and collaboration across key sectors. Malaysia is India's third-largest trading partner within ASEAN, with bilateral trade close to twenty billion US dollars.

**<><>Durgesh Bhadauria/MAIL/2026**

**TRIPTI: MEENU EP-I 08.02.2026**

**NEW CHHATTISHGARH-AMIT SHAH**

Union Home Minister Amit Shah has said, ideology-driven governance under the BJP had transformed states which once considered backward, including Chhattisgarh. Speaking at the valedictory session of Organiser's conclave titled "Chhattisgarh @ 25: Shifting the Lens: Security, Prosperity and Stability" in Nava Raipur, **Mr Shah said, after its formation, Chhattisgarh witnessed significant development during fifteen years of BJP rule. He said, the state has now entered its twenty-fifth year and will prove to be auspicious for the country.**

Mr Shah said, recently the President of the European Union said, when India is stable, the entire world becomes secure and stable. He added that the three words: security, prosperity and stability coincide with the theme of the conclave. During his day long visit to Chhattisgarh, the Home Minister held two high-level meetings in Raipur to review anti-Naxal operations and various development works. In a message posted on social media, the Union Home Minister said that the security-centric strategy, strengthening of infrastructure, crackdown on Naxal financial networks, and the surrender policy have yielded positive results. Mr Shah reiterated that Naxalism is set to be completely eliminated before the thirty-first of March this year.

Mr Shah said, once a stronghold of Naxal violence, Chhattisgarh has now become a symbol of development under the BJP's double-engine government. He added, the youth of the state are moving ahead by promoting sports, forensic and technical education, while also preserving their culture and traditions. Chief Minister Vishnu Deo Sai, Deputy Chief Minister Vijay Sharma, senior officials of the police administration and Central security agencies attended the meetings.

<> CB/**Vikalp Shukla/Raipur/Mail/ 2016**

**SWATI MP-I 09.02.2026**

**NSA-CANADA VISIT**

India and Canada have agreed to formulate a shared work plan to guide cooperation on national security and law enforcement issues and to enable practical collaboration on respective priorities. The decision was taken during a meeting between National Security Adviser Ajit Doval and his Canadian counterpart Nathalie Drouin in Ottawa on Saturday. The

Ministry of External Affairs (MEA), yesterday sharing details of the meeting, said that the two sides acknowledged the progress on initiatives aimed at supporting the safety and security of their countries and citizens.

The Ministry said, it was agreed that each country would establish security and law-enforcement liaison officers and that their respective agencies would build on working relationships. It added that this important step will help streamline bilateral communications and enable timely information sharing on issues of mutual concern to Canada and India such as the illegal flow of drugs, particularly fentanyl precursors, and transnational organized criminal networks.

The two sides also committed to formalizing cooperation on cybersecurity policy and information sharing on cybersecurity issues, as well as continuing discussions on cooperation related to fraud and immigration enforcement, consistent with domestic laws and international obligations. National Security Adviser Doval also met with Canada's Minister for Public Safety Gary Anandasangaree on Friday.

><><>**CB/PALLAVI/0427**

**TRIPTI: MEENU EP-I 08.02.2026**

**JADHAV-AYUSH AND CGHS**

Union Minister of State for AYUSH, Prataprao Jadhav, today inaugurated an AYUSH and CGHS Wellness Centre in Chhatrapati Sambhajinagar. Speaking after the inauguration, the Minister said, Central Government is taking strong steps to improve healthcare services. He said, the Centre in it will provide Ayurveda and other traditional systems of medicine under the Central Government Health Scheme, offering preventive and holistic healthcare alongside allopathic treatment. He said AYUSH services were added under CGHS to address rising lifestyle-related illnesses such as diabetes, high blood pressure and stress, and to promote long-term health and immunity. Mr Jadhav added that the government is focusing on preventive healthcare and plans to expand AYUSH and CGHS facilities in both urban and rural areas, benefiting central government employees, pensioners and their families.

**Samarjt Thakur/Chhatrapati Sambhajinagar /Maharashtra/MAIL/1730**

**SWATI MP-II 09.02.2026**

**FOOTBALL-SANTOSH TROPHY**

Services clinched the 79th National Football Championship for the Santosh Trophy after edging past Kerala 1–0 in the final at Dhakuakhana Stadium in Assam yesterday. The victory secured Services their eighth Santosh Trophy title. The decisive goal came deep into extra time in the 109th minute, when striker Abhishek Pawar finished calmly from a well-delivered cross by Shubham Rana. Kerala mounted sustained pressure in the closing stages, but captain and goalkeeper Gagandeep Singh organised the defence superbly to protect the narrow lead. Having last lifted the trophy in the 2023–24 season, Services repeated history by defeating Kerala once again in the final.

**<><><>CB/BAIG/PTI/NET/0408**

**WATI MP-II 09.02.2026**

**CRICKET T20 WC**

In the ICC Men's T20 World Cup, hosts Sri Lanka defeated Ireland by 20 runs in a Group B clash in Colombo last night. Put in to bat first, Sri Lanka posted 163 for the loss of six wickets in stipulated 20 overs. Chasing the target, Ireland were bundled out for 143 in 19.5 overs. Earlier in the day, England defeated Nepal by four runs in a Group C clash in Mumbai. Opting to bat, England posted 184 runs for the loss of seven wickets. Chasing the target, Nepal manage to score 180 runs for the loss of six wickets in alloted 20 overs. In another encounter, New Zealand defeated Afghanistan by five wickets in a Group D clash in Chennai.

Today's fixtures feature Scotland against Italy in Group C at Eden Gardens, Kolkata, at 11 AM, while Zimbabwe will take on Oman in Group B at 3 PM in Colombo. The day's play concludes with South Africa facing Canada in Group D at 7 PM in Ahmedabad.

<><><>**CB/BAIG/NET/0416**

**SWATI MP II 09.02.26**

**THAI POLL RESULTS**

Thailand's ruling Bhumjaithai Party is on course for a victory in a snap general election held yesterday, giving Prime Minister Anutin Charnvirakul the upper hand in forming a new coalition government. With around 90 percent of polling stations reporting results, Anutin's party is leading in 194 of the 500 seats in the Lower House of parliament,

according to partial results released by the country’s election commission.

The results suggest that Anutin's party will likely fall short of securing an outright majority in the lower chamber. The progressive People’s Party is leading in 115 seats and the populist Pheu Thai Party, backed by the billionaire former Prime Minister Thaksin Shinawatra, who was jailed last year, is leading in 77 seats. In a press briefing, Prime Minister Anutin said, Bhumjaithai’s win is a victory for all citizens of Thailand. People’s Party leader Natthaphong Ruengpanyawut appeared to concede defeat. Talking to reporters, Mr Ruengpanyawut said, his party will not join a Bhumjaithai-led government and will also not form a competing coalition.

Bhumjaithai, seen as the preferred choice of the royalist-military establishment, centred its campaign on economic stimulus and national security, tapping into nationalist fervour stoked by deadly border clashes with neighbouring Cambodia. <><><>

**BIMAL/NET/ 0552 HRS**